మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 27 నవంబరు 2024 పేజీలు 8

# ఈ.వి.ఎం.లు ట్యాంపరింగ్ చేయబడవు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరాల్ లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించి, ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. “ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరు. కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందని అనడం సరైన దృష్టికోణం కాదు.” అని ధర్మాసనం వ్యాఖ్యానించిందని, ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియను విశ్వసించాలని, భారత ఎన్నికల సంఘం పై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ

- ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం
- అతి త్వరలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల మంజూరు
- నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి





**బిజినపల్లి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఎన్నికలు ఇచ్చిన హామీలను అమలుపరుస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలకు మహర్దశ రాబోతుందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచికుల్లా రాజేష్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారం చెలాయించిన టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమే అయిన కొందరు గిట్టని వారు లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని రాబోయే నాలుగు సంవత్సరాలలో ఎన్నికలు ఇచ్చిన 6 గ్యారంటీలను పక్కాగా అమలుపరిచి అలాంటివారికి బుద్ధి చెప్తామని అన్నారు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల లోపు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం సత్తా చాటామని అతి త్వరలో 2 లక్షల రుణమాఫీ పూర్తి చేసి తీరుతామని నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను సైతం మంజూరు చేయడంతో పాటు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 30వ తారీఖున పాలమూరులో జరిగే మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని సభలో రాబోయే రోజుల్లో తెలంగాణలో నిర్వహించబోయే అభివృద్ధి పనుల గురించి మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి తెలియజేస్తారని ఆ సభకు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అమృత్ రెడ్డి వెంకటస్వామి గంగనముని తిరుపతయ్య రామకృష్ణ తదితరులు ఉన్నారు. 24, 25

# రాజ్యాంగం విలువలను గౌరవించాలి

**- జిల్లా జడ్జి బీ.పాపిరెడ్డి**




**పాలమూరు మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం విలువలు, హక్కులను గౌరవించాలని జిల్లా జడ్జి బి పాపిరెడ్డి అన్నారు. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'లా డే' ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత పౌరుడిగా ప్రతి ఒక్కరు రాజ్యాంగ ఆశయాలను దృష్టిలో ఉంచుకొని సత్ ప్రవర్తనతో మెలగాలన్నారు. అందరూ స్వేచ్ఛ పూరితంగా ఉండాలని, ఎదుర్కొంటున్న సవాళ్ల నుండి బయటపడాలంటే ప్రజలలో చైతన్యంరావాలని,సర్వోన్నతమైన రాజ్యాంగ విలువలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్ 14న జరిగే లో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.కళ్యాణ్ చక్రవర్తి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి వి.శారదా దేవి, మూడవ అదనపు జిల్లా జడ్జి, ఆర్.శ్రీదేవి, ప్రిన్సిపాల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి మమత , మూడవ అదనపు జూనియార్ సివిల్ జడ్జి శ్రీమతి నిహారిక జుట్టుర్, నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సత్భావన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ ప్లీడర్, శ్రీనివాసులు గౌడ్, న్యాయవాదులు,పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

- హాస్టల్ సంక్షేమ అధికారి బదిలీ
- కాంటాక్ట్ కుక్ తొలగింపు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ ఎస్.సి.బాలికల హాస్టల్ లో మంగళ వారం ఉదయం అల్పాహారం చట్నీ లో బొద్దింక వచ్చిన ఘటన మీడియా లో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పందించారు. ఈ సంఘటన పై జిల్లా కలెక్టర్ ఆదేశాల తో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కృష్ణ, తహశిల్దార్ ఘన్సి రాం లు హాస్టల్ ను సందర్శించి హాస్టల్ లో విద్యార్థిని లతో మాట్లాడారు. హాస్టల్ లో స్టోర్ రూం, కిచెన్, పరిశరాలను పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడం గమనించాడు. ఈ సంఘటన పై జిల్లా కలెక్టర్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టర్‌కు నివేదిక అంద చేశారు. ఈ నివేదిక ననుసరించి జిల్లా కలెక్టర్ కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న కుక్ ను తొలగించాలని, హాస్టల్ సంక్షేమ అధికారి ని బదిలీ చేయాలని సంబంధిత శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో సేకరించిన ఆహార పదార్థాల లో నాణ్యత లోపం లేదు,స్టేట్ లేబరేటరీ, నాచారం,హైద్రాబాద్ నిర్ధారణ నారాయణ పేట మాగునూరు జడ్.పి.పాఠశాల విద్యార్థులు పుడ్ పాయిజన్ జరిగి అస్వస్థతకు గురై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో ఈ నెల 21 న అల్పాహారం లో పురుగు వచ్చిన ఘటన పై జిల్లా ఆహార భద్రతా అధికారులు స్టేట్ లేబ రేటరీ నాచారం,హైద్రాబాద్ కు ఆసుపత్రి నుండి పొంగల్,ఉప్మా,రవ్వ,బియ్యం,వప్పులు శాంపిల్స్ సేకరించి నాణ్యతా ప్రమాణాల పరీక్షకు పంపించడం జరిగింది.శాంపిల్స్ పరీక్షించిన స్టేట్ లేబరేటరీ, నాచారం, హైద్రాబాద్ పరీక్షించి ఎటువంటి నాణ్యతా లోపం లేదని రిపోర్ట్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.



# మధ్యాహ్న భోజనం వికటించి

# మరోసారి 28మంది విద్యార్థులకు అస్వస్థత

**- ఒకరి పరిస్థితి విషమం మహబూబ్ నగర్ కు తరలింపు**





**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 28మంది విద్యార్థులు ఆసస్థతగురయ్యారు. వారందరికీ కడుపునొప్పి వాంతులు వికారంగా ఉండటం వలన చికిత్స కోసం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో నేత్ర అనే అమ్మాయి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రి తరలించారు. మధ్యాహ్న భోజనమును కొత్త ఏజెన్సీ వారే వండారని అదే ఆహారాన్ని అధికారులు ఉపాధ్యాయులు స్వయంగా పర్యవేక్షించే స్వయంగా తిన్నామని అన్నారు. బియ్యం స్టాక్ ను మార్చి మధ్యాహ్న భోజనానికి కొత్త స్టాక్ ను వినియోగించామని బయట ఏజెన్సీ నుంచి కొనుగోలు చేసిన శుద్ధి చేసిన నీటిని వంటకు ఉపయోగించమని ఏజెన్సీ నిర్వాహకులు అన్నారు పాఠశాలలో మొత్తం 597 మంది విద్యార్థులలో 400 మంది విద్యార్థులు హాజరయ్యారని 400 మంది భోజనం చేశారని ఉపాధ్యాయులు తెలిపారు. వారిలో 28 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. వారంలో మూడు సార్లు ఇలా జరగడం ఏంటని మండల ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రుల ఆశ్చర్యానికి గురి అవుతున్నారు వంట ఏజెన్సీ పై చర్య తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
27 నవంబరు 2024

## విద్యుత్ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో

**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్లో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ పి ఆనంద్ బాబు, జనరల్ సెక్రటరీ బీమపల్లి, ఎస్ ఏ ఓ వెంకటేశ్వర్లు, డి ఈ టి నవీన్ కుమార్,రీజినల్ సెక్రటరీ గంగాధర్, అధ్యక్షులు నారాయణ నాయక్ పాల్గొన్నారు. రాజ్యాంగ రచనలో అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. భారత రాజ్యాంగం లేకపోతే బీసీ, ఎస్సీ,ఎస్టీలు చాలా ఇబ్బందుల పాలయ్యే వారని తెలిపారు.




## గార్లపాడు నుంచి లింగుపల్లి వరకు బీటీ రోడ్డు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్

**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలోని గార్లపాడు గ్రామ స్టేజి నుంచి లింగుపల్లి గ్రామం వరకు 6 కోట్ల 33 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన గ్రామ మాజీ సర్పంచ్ దస్తగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి తో కలిసి బీటీ రోడ్డు మరియు గార్లపాడు గ్రామ నూతన బ్రిడ్జి నిర్మాణం పనుల ప్రదేశాన్ని పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ సురేందర్ రెడ్డి తో కలసి పరిశీలించారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని, బీటీ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. నూతన బ్రిడ్జిని, బీటీ రోడ్డును మంజూరు చేసినందుకు పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్, ఆంజనేయులు, మాదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి రబ్బీపోటీలకు ధరూర్ విద్యార్థులు

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ 9వ తరగతి చదువుతున్న తిరుమలేష్ మరియు 8వ తరగతి చదువుతున్న ఉరుకుందమ్మ 21-11-2024 నాడు మహబూబ్ నగర్ లో జరిగిన ఉమ్మడి జిల్లా రబ్బీ సెలక్షన్స్ లో అండర్ 14 బాల బాలికల విభాగంలో గద్వాల జిల్లా తరఫున పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పి.డి. శ్రీనివాసులు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీలు నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 తేదీ వరకు మహబూబ్నగర్ జిల్లాలోని స్టేడియం గ్రౌండ్లో నిర్వహించబడతాయి ఈ పోటీలలో ధరూర్ పాఠశాల నుండి తిరుమలేష్ ఉరుకుందమ్మ పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి మరియు రాఘవేంద్ర,పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.




## మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలి ఎంఈఓ రవీంద్రబాబు

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గార్లపాడు, ఖమ్మంపాడు పాఠశాలను మండల విద్యాధికారి రవీంద్ర బాబు పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క హాజరు శాతాన్ని మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారికి తగు సూచనలు సలహాలు చేస్తూ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం చేయాలని సూచించడం జరిగింది. విద్యార్థుల యొక్క సామర్థ్యాలు పరీక్షించుటకై పదవ తరగతి విద్యార్థులను వారి సిలబస్ మరియు స్పెషల్ క్లాస్ లకు సంబంధించి వివిధ అంశాలను విద్యార్థులతో చర్చించడం జరిగింది. ఎన్ఏఎస్ పరీక్ష సంసిద్ధలను చేయడానికి మూడవ ఆరవ 9వ తరగతుల విద్యార్థులను గణిత సూత్రాలు మరియు ఎక్కాలు అడిగి వారి యొక్క సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది. డిసెంబర్లో జరిగే ఎన్ఏఎస్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది.





# భారత రాజ్యాంగాన్నిగౌరవించడం అందరి బాధ్యత



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోనే ఎంతో గొప్పదని... ఇతర దేశాలకు మన దేశ రాజ్యాంగం స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రం అనంతరం 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాల వారికి ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని, ప్రతి ఒక్కరు స్వాతంత్ర ఫలాలను అనుభవించేందుకు అందగా ఉంటుందని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగం కల్పించిన అన్ని అవకాశాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటన విశ్వాసం ధర్మం ఆరాధనల స్వాతంత్రాన్ని అంతస్తులోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చడానికి వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949 నవంబర్ 26వ తేదీన ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మంగళవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో( జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం) మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. డీఎస్పీ సత్యనారాయణ, ఎక్సైజ్ సూపరింటెంట్ గాయత్రి, ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణ, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్న కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ%¶%.. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్వాగ్యులౌతున్నారు. ప్రస్తుతం సమాజాన్ని అల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు పట్టి పీడిస్తున్నాయని వాటికి దూరంగా ఉండేలా యువత, పెద్దలు కృషి చేయాలన్నారు. విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యంతో వెళ్తున్న క్రమంలో ఏమాత్రం పెడదారిన వెళ్ళినా వారి జీవితాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని దీనిని తల్లిదండ్రులు గుర్తించాల్సిందిగా కోరారు. మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉన్నప్పుడే నవసమాజం నిర్మాణమవుతుందని అందుకు కృషి చేయాలని కోరారు. మత్తు పదార్థాల మీద ప్రజలకు అవగహన కార్యక్రమాలు విస్తృతముగా చేపట్టాలని అధికారులకు సూచించినారు . అలాగే జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వాడకం నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని , కళాజాత బృందాలతో గ్రామాల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామాలలో ప్రజలకు వివరించేలా జిల్లా అధికారులకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, అటవీశాఖ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలో ప్రతి విద్యార్థి హక్కు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ కళాభవన్ లో భారత రాజ్యాంగం మన ముందున్న సవాళ్లు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ప్రముఖ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్దన్ హాజరై ప్రసంగించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,దేశంలో భారత రాజ్యాంగం నిరంతరం పేద ప్రజల పక్షాన ఉంటూ అనేక హక్కులను ప్రజలకు చేకూరుస్తుందన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని పేర్కొన్నారు కానీ బిజెపి పాలన చట్టాన్ని తన చుట్టాలుగా మలుచుకొని పనిచేస్తుందని తెలిపారు. అందరికీ చదువు అందించాల్సిన ప్రభుత్వం ఈ మధ్యకాలంలో పేద విద్యార్థులకు చదువు దురమయ్యేలా చట్టాలను మారుస్తుందని విమర్శించారు ఒక వర్గానికి మాత్రమే న్యాయం చేకూర్చే విధంగా చట్టాన్ని మారుస్తున్నారన్నారు అదాని, అంబానీలకు కోట్లు దోచుకునేలా చట్టాలను మారుస్తున్నారని విమర్శించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాములు మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగాన్ని కొంతమంది కావాలని విమర్శించి భారత రాజ్యాంగాన్ని ఈ దేశంలో అమలు చేయకుండా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు ఈ దేశ విద్యార్థులు భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ హక్కులను స్వేచ్ఛ సమానత్వాలను ఓటుహక్కును సెక్యులర్ విషయాలను తెలుసుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్ ప్రశాంత్ మాట్లాడుతూ, ఈ దేశంలో కేంద్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు సరైనటువంటి ఎడ్యుకేషన్ ఇవ్వడంలో విఫలమైందని దానికి తోడు రాజ్యాంగంలో మార్పులు తీసుకువచ్చి పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే విధంగా సరైన విద్యారంగానికి బడ్జెట్ కేటాయించకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్ ,నందు ,నాయకులు బన్నీ ,నిరంజన్ ,సాయి పాల్గొన్నారు.

# నర్సరీని ప్రారంభించిన ఎంపీడీవో మంజుల



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పారుచర్ల గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా గ్రామపంచాయతీలోని నర్సరీని ఎంపీడీవో మంజుల పూజ కార్యక్రమాలు చేసి ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఆమె నర్సరీని పరిశీలించి సారవంతమైన మట్టిని ఎర్ర మట్టి వండ్రు మట్టి పశువుల ఎరువు అన్ని సేకరించి బాగా మిశ్రమం చేసి కలిపి పాకెట్లలో నింపాలి మొక్కలు ఏపుగా పెరిగి బాగా దృఢంగా ఉండటానికి కంపోస్టు ఎరువులను వేయాలని సూచించారు అలాగే జర్మనేషన్ మొలకెత్తే విధంగా చూసుకోవాలి మొలచిన మొక్కలను ఏపుగా పెరగడానికి తగు చర్యలు తీసుకోవాలి. నర్సరీలో విత్తనాలు మొలక శాతం చాలా మంచిగా రావాలి పలు రకాల సూచనలు తగు జాగ్రత్తలు రైతు పద్మమ్మకు సూచించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వంద రోజులు పని పూర్తిచేసిన కూలీని ఘనంగా శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో: ఏపీవో శరత్ గ్రామపంచాయతీ సెక్రటరీ మస్తాన్ టీ.ఏ. రవి ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

# మాలల సింహగర్జన ను విజయవంతం చేయాలి



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు తలపెట్టిన సింహ గర్జనను డిసెంబర్ 1 న హైదరాబాదులో జరుగు మాలల మహాసంగ్రామ సభ ను విజయవంతం చేయాలని మాల మహానాడు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రవికుమార్ మాల సోదరులకు పిలుపునిచ్చారు. మంగళవారం రోజు మాలల మహాసంగ్రామ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రవికుమార్ మాట్లాడుతూ మాలలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ మాలలు అందరూ ఉద్యమించక తప్పదన్నారు. ఎస్సీ వర్గీకరణకు వత్తాసు పలికిన రాజకీయ పార్టీలకు మనుగడ ఉండబోదని హెచ్చరించారు. మాలలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు. ముందు తరం పిల్లల భవిష్యత్తు నాశనం కాకుండా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదని పిలుపునిచ్చారు. ఈ సింహగర్జనకు ప్రతి పల్లె నుంచి ఇంటికి ఒకరు చొప్పున పాల్గొని సింహ గర్జన సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ యూత్ మాజీ అధ్యక్షులు రజిని బాబు, గణమాల రవికుమార్, నడిపి బాబు, రంగముని, కాలనీ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు కరాటే శిక్షణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం పేరపళ్ళ పాఠశాలలో విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇస్తున్నారుబాలికల స్వయం సంరక్షణకై తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో బాలికలకు కరాటే నేర్పిం చడం జరుగుతు న్నది. అందులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల లో కరాటే మాస్టర్ అనురాధ ప్రతిరోజు ఉదయం ఒక గంట విద్యార్థులకు కరాటే మెళకువలు నేర్పిస్తు న్నారు. కార్యక్రమం మండలంలోని చాలా పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు .ఈ శిక్షణ కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుందని అధ్యాపకుడు దూస సీతారాములు తెలిపారు.

## భోజనంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

### ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల,మేజర్ న్యూస్:** విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని మాడాపూర్, కొత్తకుంటపల్లి, వల్లభాపూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటురోగాలను నివారించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని కాబట్టి విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తగు సూచనలు చేశారు. డిసెంబర్ 4న నిర్వహించే నాస్ టెస్ట్ కు ప్రతిరోజు ఒక పీరియడ్ను కేటాయించి విద్యార్థులను సంసిద్ధులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం యొక్క బియ్యం నాణ్యత సరిచూసుకొని తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని హెచ్ఎం లకు, వంట ఏజెన్సీలకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. కొత్తకుంటపల్లి హెచ్ఎం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని బిజెపి కట్ట దగ్గర బిజెపి శ్రేణులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలను కొనసాగించాలని క్యామ భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మేర్వరాజు, పట్టణ నాయకులు శ్రీనివాస్ యాదవ్, అనిల్ కుమార్, అర్జున్ కుమార్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని తాఢిపర్తి గ్రామానికి చెందిన వసంత కుటుంబానికి 12 వేల రూపాయలు సిఎంఆర్ఎఫ్ చెక్కుని కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన వసంతకు చికిత్స నిమిత్తం సీఎంఆర్ ఎఫ్ రూపాయలను మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే మెగా రెడ్డికి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు చెక్కు పంపిణీ కార్యక్రమంలో గంధం వంశీకృష్ణ వెంకటయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## డిసెంబరు 1న తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలు

**పాలమూరు మేజర్ న్యూస్:** డిసెంబరు ఒకటిన తెలంగాణ సాహితి దశాబ్ద ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి ఖాజామైనొద్దీన్,కాశిదాస్, ప్రచార కార్యదర్శి ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాహితీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దశాబ్ది ఉత్సవాలను న్యూ టౌన్ లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో జరుపుకుంటున్నామని, బాదేపల్లి వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో అతిథులుగా డాక్టర్ నాగేశ్వరం శంకరం,వల్లభాపురం జనార్ధన, అనంతజ్ మోహనకృష్ణ, విజేత వెంకట్ రెడ్డి, కొప్పోలు యాదయ్య, కృష్ణయ్య పాల్గొంటారని తెలిపారు. అబ్దుల్ వహీద్ ఖాన్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహణ ఉంటుందని గాయకులు కే శ్యామల, పద్మావతి, రాజా రామ్ ప్రకాష్, ఎండి సత్తార్ పాల్గొంటారని తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి కవులు, రచయితలు కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## డిగ్రీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో మంగళవారం నుంచి డిగ్రీ 1, 3 , 5వ సెమిస్టర్ ల పరీక్షలు ప్రారంభమయ్యాయి. వీసీ శ్రీనివాస్, రిజిస్ట్రార్ చెన్నప్ప ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందానికి నియామక ఉత్తర్వులు అందజేశారు. డిగ్రీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని, సమయపాలన పాటించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని గదులను పర్యవేక్షించాలని, విధుల పట్ల అలసత్వం ప్రదర్శించరాదని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఆవాంతరాలకు తావివ్వొద్దని వీసీ ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఉద్దేశించి అన్నారు. మాస్ కాపీంగుకు పాల్పడితే తక్షణమే బుక్ చేయాలని, పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరిండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఇన్విజిలేటర్స్ అందరూ సమన్వయం చేసుకుంటూ పరీక్షలను సాఫీగా నిర్వహించాలని రిజిస్ట్రార్ చెన్నప్ప అన్నారు. ఈ సమావేశం లో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శాంతి ప్రియ, సెక్షన్ ఆఫీసర్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన జె. ఎం మిషేక్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సభ్యులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో మధ్యాహ్నము 1:30 నిమిషాలకు భోజనశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జె.యం మిషేక్ అనంతరం ప్రిన్సిపాల్ పరమేశ్వర్ తో మాట్లాడుతూ విద్యార్థులకు అందవలసిన నెల నెల కాస్మోటిక్ బిల్లులు చలికాలం స్వెటర్స్ డ్రెస్సులు షూస్ లు బెడ్ షీట్స్ సకాలంలో విద్యార్థులకు అందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపినారు. 640 మంది విద్యార్థులకు సీట్లు ఉండగా 580 మంది ఉన్నారు. దాదాపు 60 సీట్లు ఈ సంవత్సరం ఖాళీగా ఉన్నాయి కాలేజీ మొదటి రెండవ సంవత్సరమునకు ఈ సంవత్సరం 160 సీట్లు ఉండగా 105 మాత్రమే భర్తీ అయినవి మిగతా 55 సీట్లు ఖాళీగా ఉన్నాయి కనీసం వచ్చే విద్యా సంవత్సరం నాకు మొత్తం సీట్లు భర్తీ అయ్యేందుకు పాఠశాల కళాశాల అధ్యాపకులు కృషి చేయాలని కోరారు.పాఠశాల కనీస వసతులు 12 సీసీ కెమెరాలుకు ఏడు మాత్రమే పనిచేయుచున్నవి మిగతా వాటిని వెంటనే రిపేరు చేయించవలసిందిగా సూచించారు చలికాలంలో విద్యార్థులకు స్నానాలు చేయడానికి గ్లీజర్స్ ఫిల్టర్ ప్లాంట్ ప్రిపేర్ చేసి మంచినీటిని విద్యార్థులకు వెంటనే అందించాలి బోరు మోటరు ఏర్పాటు చేయాలని కోరారు మెనూ ప్రకారం శ్రేష్టమైన రుచికరమైన మెనూ ఏర్పాటు చేయాలని కోరారు ప్రభుత్వ విజిలెన్స్ అధికారులు కనీసం నెలలో రెండు సార్లు అయినా తనిఖీ చేయాలని జె.యం మిషేక్ కోరారు.ఈ కార్యక్రమం లో భాస్కర్, గంగాధర్ పాలుగొనడం జరిగింది.

## భారత ఎన్నికల కు ఉపయోగిస్తున్న ఈవీఎంలు అత్యంత సురక్షితమైనవి.. సుప్రీంకోర్టు తీర్పులో వెల్లడి..

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి..





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారత దేశంలో ఎన్నికల నిర్వహణకు ఉపయోగిస్తున్న ఈ.వి.యంలు అత్యంత సురక్షితమైనదిగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటనలో తెలిపారు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని పేర్కొంటూ మళ్లీ బ్యాలెట్ పేపర్లను అమల్లోకి తేవాలని కోరుతూ కొందరు వ్యక్తులు ఇటీవల సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని పిల్ ను పరిశీలించిన సుప్రీం కోర్టు ధర్మాసనం కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు వెలువరించారని కలెక్టర్ తెలిపారు. సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పీబీ వరాల్ ఈ అంశంపై విచారణ జరిపిన అనంతరం పిటిషన్ ను కొట్టివేస్తూ సంచలన తీర్పును వెలువరించారన్నారు. నాయకులు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు కరెక్టే అని చెప్పడం, ఓటమిపాలైనప్పుడు మాత్రమే ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేయడం కరెక్ట్ కాదని న్యాయస్థానం పేర్కొన్నట్లు తెలియజేశారు. ఈ తీర్పు ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా,ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘం పై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.

## సమాజాభివృద్ధి ద్యేయంగా సేవలు అందిస్తాం

### - వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 108 గవర్నర్ రాధాకృష్ణ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సమాజాభివృద్దే ద్యేయంగా రాబోయే రోజులలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సేవలను మరింత విస్తృతం చేస్తామని క్లబ్ ఇంటర్నేషనల్ వి 108 ఏ గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ అన్నారు.కర్ణాటకలోని రాయచూరు లో జరిగిన డిస్కాన్ లో ఆయన ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో వినూత్న పథకాలతో క్లబ్ సేవలను విస్తృతం చేయడంతో పాటు నూతన సభ్యులతో క్లబ్ ను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. అనేక సంవత్సరాలుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధితోపాటు పేదలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు .ఉమ్మడి పాలమూరు జిల్లాలో క్లబ్ అధ్యక్షులుగా పని చేసిన ఆయన నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తు చేశారు .అనంతరం వైస్ గవర్నర్ గా కల్మిచర్ల రమేష్ కార్యదర్శిగా లగిశెట్టి కోదండరాములు క్యాబినెట్ ట్రెజరర్ గా కందే కృష్ణ రీజియన్ చైర్మన్ లుగా చిగుళ్లపల్లి రమణ కుమార్, పోల చంద్రమౌళి ఆనంద్ రాజన్న వలకొండ చంద్రశేఖర్ ల్ ప్రమాణ స్వీకారం చేశారు.

## భారత రాజ్యాంగంలో న్యాయ వ్యవస్థ కీలకమైనది.

### - కల్వకుర్తి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఏ, శ్రీ దేవి.



కల్వకుర్తి మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగంలో న్యాయ వ్యవస్థ కీలకమైనదని కల్వకుర్తి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఏ, శ్రీ దేవి అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ "మై భారత్ "- యువజన %డ% క్రీడాల సర్వీసుల శాఖ సహకారంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించారు, కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచనలో అంబేద్కర్ పాత్ర ఘననీయమైనది ప్రతి భారత పౌరుడు రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలన్నారు, రాజ్యాంగం లో న్యయస్థానం కీలకమైనదని ప్రజలు రాజ్యాంగనికి విరుద్ధంగా ప్రవర్తిస్తే అనేక చట్టపరమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. యువత పై చదువులు చదువుకుంటే ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు, విద్యార్థులకు అంతక ముందు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమం లో సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్,ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ వేణు,లెక్చరర్స్ సదానందం గౌడు, రమాకాంత్, మహబూబ్ అలీ, లక్ష్మీకాంత్, భీమేష్,రాజేష్,శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి - వీసీ ఆచార్య శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** మంగళవారం పాలమూరు యూనివర్సిటీ లో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఫార్మసీ కాలేజీ ఆడిటోరియంలో భారత రాజ్యాంగం దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకులకు ముఖ్య అతిధి గా వీసీ హాజరై, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని,భారత రాజ్యాంగం యొక్క అమలు ప్రారంభమైన రోజు, 26 నవంబర్, మనకు ఒక విశేషమైన సందర్భాన్ని అందిస్తుందని,ఈ రోజు, రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, న్యాయం, మరియు స్వేచ్ఛను ఆచరించేందుకు ప్రతి భారతీయుడి బాధ్యతను గుర్తుచేస్తుందని అన్నారు.రాజ్యాంగం, దేశంలోని ప్రతి ఒక్కరి హక్కులను రక్షిస్తూ, సమాజంలో సమానత్వాన్ని, శాంతిని నెలకొల్పడానికి పునాదిగా ఉందని, రాజ్యాంగ రచన కు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టిందని, రాజ్యాంగ రచన లో అంబేద్కర్ గారి కృషి మరువలేనిదని అన్నారు.వక్త ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, 1949,నవంబర్ 26 న రాజ్యాంగం అమలులోకి వచ్చిందని,ఈ రోజు మనము భారత రాజ్యాంగాన్ని ఆచరించి, దాని ఆలోచనలతో పునరుద్ధరించుకోవాలని, సమాజంలో పౌరసత్వ బాధ్యతలు నెరవేర్చాలని, మరియు భారతదేశం అభివృద్ధి చెందిన, న్యాయవంతమైన, ప్రజాస్వామ్య దేశంగా నిలబడాలని మనం ప్రతిజ్ఞ చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ రిజిస్ట్రార్ ప్రొ చెన్నప్ప, ఓ ఎస్ డీ డా మధుసూదన్ రెడ్డి , పరీక్షల నియంత్రణ అధికారి డా రాజకుమార్ ,డా చంద్రకిరణ్, డా నూర్జహాన్, డా బషీర్ అహ్మద్, కన్వీనర్ డా కుమార స్వామి, కో -కన్వీనర్స్ డా భూమయ్య, డా విజయభాస్కర్, డా సోమేశ్వర్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
27 నవంబరు 2024

## యుద్ధప్రాతిపాదికన మార్కండేయ లిఫ్టు పూర్తి చేయాలి

**మార్కండేయ లిఫ్టు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**



**బిజినపల్లి మేజర్ న్యూస్:** యుద్ధప్రాతిపాదికన మార్కండేయ లిఫ్టు పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందివ్వాలని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి కాంట్రాక్టర్లను ఆదేశించారు మంగళవారం మండల పరిధిలోని మమ్మాయిపల్లి పరిధిలో జరుగుతున్న మార్కండేయ లిఫ్ట్ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా లిఫ్టు పనులను గురించి కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు నాణ్యతగా పనులు నిర్వహించాలని త్వరగా తిను పూర్తి చేయాలని ఎలాంటి సహకారమైన ప్రభుత్వపరంగా అందజేస్తామని తెలిపారు ఆయన వెంట ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమ్రాబాద్ నాగర్ కర్నూలు జిల్లా యందు నేడు అనగా 26 నవంబర్ 2024 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఎం మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రపంచ గణతంత్ర దేశాల రాజ్యాంగాలకంటే భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగంగా, ఈ రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టిందని భారత రాజ్యాంగం ప్రకారం భారతీయులందరికి న్యాయం, సామాజిక,రాజకీయ,ఆర్థిక, వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రాథమిక సూత్రాలు ఆదేశిక సూత్రాలు,ప్రాథమిక విధులు, అన్నింటిలో సమాన అవకాశాలు కల్పించారని భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల న్ స్ స్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రయ్య అధ్యాపకులు గోపాల్ ,డాక్టర్ రాధ శ్రీకాంత్ అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## వెంకన్న సన్నిధిలో వైభవంగా పుష్పయాగం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వట్టెం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు మంగళ వారం పుష్పయాగం అత్యంత వైభవంగా జరిగింది. ప్రధానార్చకులు శ్రీమాన్ ప్రసాదాచార్యుల నేతృత్వంలో అర్చక బృందం భూదేవి, శ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులకు పలు రకాల పుష్పాలతో అభిషేకం నిర్వహించారు. పండితుల వ్యాఖ్యానాలు, వేద మంత్రోచ్ఛారణ లు, మంగళ వాయిద్యాల నడుమ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన మహిళలు పుష్పాభిషేకంలో పాల్గొన్నారు. కుచకుల్ల మనోహర్ రెడ్డి, వసుందరల సౌజన్యముతో ఈ పుష్పాభిషేకాన్ని దేవస్థాన యాజమాన్యం ఘనంగా నిర్వహించగా కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్ రెడ్డి , కొర్త చంద్రా రెడ్డి, గుబ్బ సత్యనారాయణ, మనోహర్ రెడ్డి, చెన్న కృష్ణా రెడ్డి, నరసింహా చార్యులు, విజయ్, శ్రీనివాస్, నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థులకు వైద్య శిబిరం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉప్పేర్ పరిధిలోని గోన్ పాడు గ్రామ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పిహెచ్సి వైద్యాధికారిని, డాక్టర్ ఏంజెల్, వైద్య బృందం, విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. వాతావరణ పరిస్థితి మారడం వలన కలిగే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలిపారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్, శ్రీదేవి, సూపర్వైజర్ విజయభాస్కర్, ఏఎన్ఎంలు, ఎలిజబెత్, స్వరూప, రేణుక, మరియు ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వీడాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని సిఐటియు,ఎఐటియుసి,టి యు సి ఐ, తెలంగాణ రైతు సంఘం,రైతు కూలీ సంఘం, ఐద్వా సంఘాల నేతలు కిల్లె గోపాల్,సురేష్,వెంకటేష్, ఏ.రాములు, సిహెచ్ వెంకటేష్,పద్మ డిమాండ్ చేశారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో సమ్మె నిర్వహించారు. కార్మికులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ టౌన్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీగా కేంద్ర ప్రభుత్వ విధానాలపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు కష్టాలు ఎదుర్కొంటున్నారని, 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడం దుర్మార్గం అని విమర్శించారు. కార్మికులకు కనీస వేతన అమలు చేయాలని, 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని లేదంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దిప్లా నాయక్, నాయకులు రాజ్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మయ్య నర్సింలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడియాల మోహన్, జగన్ సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకుడు చెన్నయ్య, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా కార్యదర్శి వెంకటయ్య, అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకుడు గోపాల్ నాయక్, అరుణోదయ సాంస్కృతిక సంఘం జిల్లా కార్యదర్శి చంద్రన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తెలుగు సత్తయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు,విశ్వనాథం, కేశవులు,బాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు,గోనెల రాములు, శివమ్మ, శ్యామల, రాజు, పడాల వెంకటయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## రైతు,కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు,కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా నాయకులు ఏపి మల్లయ్య అన్నారు. మంగళ వారం రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, జాతీయ కమిటీల పిలుపుమేరకు కల్వకుర్తి బస్టాండ్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ మల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న మద్దతు ధర నిబంధనల ప్రకారం కాకుండా రైతు పెట్టుబడిని తగ్గించి ధర నిర్ణయిస్తుందని ,దీనివల్ల స్వామినాథన్ సిఫార్సులు పేర్కొన్నట్టుగా రైతులకు న్యాయం జరగట్లేదని వివరించారు. బీమా పేరుతో డబ్బులు కట్ అవుతున్నా ఎక్కడ కూడా బాధితులకు బీమా అందిన దాఖలాలు లేవని ఆరోపించారు. రైతాంగానికి పెన్షన్స్ సౌకర్యము కనీసం 10వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తా అన్న వరి, పత్తి ఇతర పంటలకి బోనస్ వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలని నాలుగు కోడులుగా విభజించి, కార్మిక హక్కులను కాలరాయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. కాంటాక్ట్ ఉద్యోగస్తుల పేరుతో కొన్ని ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ తక్కువ జీతాలతో నిరుద్యోగులని మోసం చేస్తున్నారన్నారు. కార్మిక, రైతుల, వ్యవసాయ కార్మికు లు తమ జీవితాంతం కష్టపడి చదివిస్తున్న పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోస్తున్నాయని ఈ సమస్య పరిష్కారానికి ప్రజలంతా కదలాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గించి నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు, గ్రామాల్లో ఉపాధి దొరకక పేదలు చాలా కష్టాల్లో ఉన్నారని, ఉపాధి పని దినాలు కనీసం గా 200 రోజులు కు పెంచాలని డిమాండ్ చేశారు, ఉపాధి రోజు కూలీ పేదలకు 600 లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి, ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, రైతు సంఘం మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, సిపిఎం నాయకులు రాములు, బోల్లె జగన్, పులిజాల కిరణ్, రైతులు పెంటయ్య , అశోక్, సిఐటియు నాయకులు బీరయ్య తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా స్విరోస్ ఆధ్వర్యంలో 75 వ భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్యతోపాటు నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, అంబేద్కర్ పూలే సంఘం నాయకులు గుగ్గిల ప్రకాష్, రాష్ట్ర దళిత నాయకులు కొమ్ము ఆనంద్,జిల్లా దళిత సంగం నాయకులు రెడ్డపాకుల పరమేష్,చెన్నయ్య,రెడ్డపాకుల మల్లేష్ బాబు, మండల దళిత నాయకులు బారిగారి బాలరాజ్,జిల్లా సోషల్ మీడియా కమాండర్ సంపత్ కుమార్, వెంకటయ్య,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగని విజయవంతం చేయాలి

**- సన్నరకం వడ్లు పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలని కలెక్టర్లకి ఆదేశం**

**- మేలురకం వడ్లను పండించినందుకు రైతులను అభినందించిన ముఖ్యమంత్రి**






**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మంగళవారం ఢిల్లీ నుంచి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సచివాలయం నుంచి సీ.ఎస్ శాంతికుమారి, తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వరి సేకరణ , ధాన్యం కొనుగొలు, అంశాల పై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ అగ్రికల్చర్ మరియు మార్కెటింగ్, అధికారులతో ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిచారు.ఈ వీడియో సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి కలెక్టర్,బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్లు కె సీతారామారావు, దేవ సహాయం, జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం మాట్లాడుతూ సన్న రకం వడ్లు ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ ఎత్తున కొనుగోలుకు ప్రభుత్వం యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతులకు పూర్తిస్థాయిలో అండదండలు అందించాలని కలెక్టర్ల ను ఆదేశించారు. జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన సన్న రకాలకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2,320కి కొనుగోలు చేసి రూ.500 బోనస్ ఇస్తామని అందుకు తగిన జాగ్రత్తలు కూడా కలెక్టర్లు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దేశానికే గర్వకారణంగా తెలంగాణ రైతాంగం వరిలో అత్యంత మేలు రకమైన వడ్లను పండించిందని ముఖ్యమంత్రి రైతులను అభినందించారు. మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండగకు అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విజయవంతం చేయాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ%ొ%.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులందరి నుండి సన్నరకం వడ్లను సేకరించి, ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సన్న రకం వడ్లను సేకరించి మిల్లులకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, తేమశాతం పరిశీలించి వచ్చిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసి, మిల్లులకు తరలించడంతోపాటు రైతుల ఖాతాల్లో మూడు రోజుల్లోనే డబ్బులు, బోనస్ జమ అయ్యేలా కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలిపారు. జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టాలి. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారుల తో మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రంలోని రైతులకు రసీదులు అందజేయాలి, జిల్లాలో ప్రతి రైతు నుండి పూర్తిస్థాయిలో సన్నరకం వడ్లను సేకరించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక అధికారులకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాల బాధ్యతలను అప్పజెప్పాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సూచనలను ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం వడ్లను గుర్తించి సన్న రకం వరి ధాన్యాన్ని ప్రత్యేకంగా మిల్లులకు తరలించి, రైతులకు 500 రూపాయల బోనస్ వెంటనే అందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ప్రత్యేకంగా పరిశీలించి కొనుగోలు ప్రక్రియను వెంటనే చేపట్టాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సింగల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి

**లింగాల,మేజర్ న్యూస్:** గుండె నొప్పితో మృతి చెందిన బాధిత కుటుంబానికి పరామర్శించి సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామ మజీద్ ఏ శుకూర్ లో మౌజన్ గా విధులు నిర్వర్తిస్తున్న మొహమ్మద్ చిన్న హుస్సేన్ (80) సోమవారం గుండె నొప్పితో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్ జంబుల హన్మంత్ రెడ్డి మంగళవారం బాదిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు అందించారు. గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండే చిన్న హుస్సేన్ మజీద్ కు, పీర్ల పండుగ లో పీర్లచావిడికి చేసిన సేవలను గుర్తుచేస్తూ, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.చైర్మన్ వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాధవులు గౌడ్, చింతకింది భూపాల్ రాజ్, తిప్పరాజు మల్లేష్, ఎండి మన్సూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాషా తదితరులు ఉన్నారు.

## దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

### - ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కందనూలు నిరంజన్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** డిసెంబర్ 1న ఉదయం 10:30 నిమిషాలకు హైదరాబాదులో నిర్వహించే దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి కందనూలు నిరంజన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగుల సంఘ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గాంధీభవన్ సమీపంలో ప్రకాశం హాల్లో నిర్వహించే ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి శిశు, స్త్రీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తదితర సహచర మంత్రివర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య తదితరులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు నేరుగా వారు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా అవకాశం ఉంటుందన్నారు 317 జీవో తోనే దివ్యాంగ ఉద్యోగస్తులు అనేక సమస్యలు ఎదుర్కొని ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు .2016 చట్టం దివ్యాంగులకు సరిగా అమలు కాక విధులు నిర్వహిస్తున్న దగ్గర అనేక అవమానాలు ఇబ్బందులకు గురవుతున్నారని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న దివ్యాంగ ఉద్యోగులకు కన్వీన్స్ అలవెన్స్ ఇంప్లిమెంటేషన్ కావడం లేదని అన్నారు. ప్రభుత్వం ముందు ఆర్థికపరమైన అంశాలు కాకుండా జనరల్ గా పరిష్కారమయ్యే పలు విషయాలు పెట్టనున్నామని అదేవిధంగా కొత్త జిల్లాల వారిగా దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు వేసి వెంటనే రిక్రూట్మెంట్ చేయాలని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దివ్యాంగ ఉద్యోగస్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

### - కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించిన

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు



కొత్తకోట మేజర్ న్యూస్ : కొత్తకోటలో సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు జిల్లా కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యం

### - జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్..




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పరాయి పాలన నుండి విముక్తి పొందిన అనంతరం స్వతంత్ర రాజ్యాంగాన్ని రూపొందించుకొని ఆమోదించి నేటికీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పోలీసుఅధికారులు,సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం భారతీయ జీవన విధానానికి ప్రతీక అని కొనియాడారు. ప్రపంచంలో అనేక దేశాలు స్వల్ప కాలంలోనే రాజ్యాంగాలను మార్చుకుంటున్న లేదా రద్దు చేసుకుంటున్న సందర్భంలో వివిధ భాషలు, మతాలు, ప్రాంతాలు,తెగలు, బిన్న సంస్కృతి సాంప్రదాయాలు గల భారతదేశంలో మాత్రం మనం రూపొందించుకున్న రాజ్యాంగం నేటికీ సజీవంగా ఉంటూ భవిష్యత్తుకు దారి చూయిస్తున్నదని ఇది రాజ్యాంగ రూపశిల్పుల నిశిత దూరదృష్టి కి నిదర్శనం అని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ అంతఃసారం కు ప్రతీక అని భారతీయ జీవన విధానం, చారిత్రక సాంస్కృతిక వారసత్వాన్ని, భారత రాజ్యాంగం ప్రతిబింబించిందని కొనియాడారు. రాజ్యాంగ మౌలిక స్వభావాలైన సర్వసత్వక సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర వంటి మౌలిక లక్షణాలతో అవకాశాలు ఆస్తులు అంతస్తులు ఆచారాలు విశ్వాసం లోనూ స్వేచ్ఛ సమానత్వం మరియు సాంఘిక ఆర్థిక రాజకీయ విషయాలలో న్యాయం, సమాన అవకాశాలు కల్పించిందని తెలిపారు. ప్రజలందరూ రాజ్యాంగానికి బద్దులై ఉండాలని, చట్ట పరిధికి లోబడి పౌరులు ఉండాలని ఆయన సూచించారు.

## ఈనెల 28 29 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో నిర్వహించే రైతు పండుగను విజయవంతం చేద్దాం..

### - రాష్ట్ర జిల్లా స్థాయి అధికారుల వి సీ లో మంత్రులు.. దామోదరం రాజనర్సింహ తుమ్మల నాగేశ్వరరావు జూపల్లి కృష్ణారావు..

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఈనెల 28 , 29 , 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో నిర్వహించే రైతు పండుగ విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసి పనిచేయాలని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజానర్సింహా, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణా రావు లు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 28,29,30 తేదీలలో నిర్వహించే రైతు సదస్సు ఏర్పాట్లపై నేడు సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్. చిన్నారెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, కలెక్టర్లు, ఎస్.పి లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మరే రంగానికి లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందని, ముఖ్యంగా రైతు రుణ మాఫీ తో రాష్ట్రంలోని ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలో కనీసం 20 వేల మంది నుండి 30 వేల మంది రైతులకు లబ్ది చేకూరిందని గుర్తు చేశారు. రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ఈ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఆదర్శ రైతుల ప్రసంగాలు, ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలిపారు. ఈనెల 28 న ఉదయం 10 గంటలకు ఈ రైతు సదస్సు ప్రారంభమవుతుందని, ఈ మొదటి రోజు సదస్సుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రైతులు హాజరవుతారని, ఈ ప్రారంభ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గా తాను ప్రారంభిస్తానని, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తుమ్మల చెప్పారు. రెండోరోజైన 29 న మహబూబ్ నగర్ జిల్లాయేతర ప్రాంతాలనుండి రైతులు హాజరవుతారని, 30 న రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి కనీసం లక్ష మంది రైతులు ఈ రైతు సదస్సుకు హాజరవుతారని వివరించారు. మొదటి రెండు రోజులు ప్రతీ రోజు 5000 మంది రైతులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 30 వ తేదీన సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ మూడు రోజులు రైతు సదస్సు వేదికపై ఆదర్శ రైతులచే ప్రసంగాలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై వివరణలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ మత్స్య తదితర రంగాలకు చెందిన ఆదర్శ రైతులచే ప్రసంగాలు, విజయగాధలపై వీడియో ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. ఒక్కొక్క పంటకు సంబంధించి ఒక్కొక్క ఆదర్శ రైతును గుర్తించి వారి అనుభవాలు ఈ సదస్సులో వివరిస్తారని మంత్రి తెలిపారు. ఆధునిక వ్యవసాయ యంత్ర సామాగ్రి, వివిధ రకాల పంట రీతులు, హైబ్రిడ్ వంగడాలు, ప్రభుత్వం అమలుచేస్తున్న పలు పథకాలపై ప్రదర్శన స్టాళ్ళను సంబంధిత శాఖలు ఏర్పాటు చేస్తాయని తెలిపారు. ఈ మూడురోజుల కార్యక్రమాలను రాష్ట్రంలోని 560 రైతు వేదికల ద్వారా లైవ్ ప్రసారం చేయాలని వ్యవసాయ శాఖా మంత్రి ఆదేశించారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సు కు వాహనాల పార్కింగ్, ట్రాఫిక్, స్టాళ్ళ ఏర్పాటు, రైతులకు అవగాహన తదితర కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కె.దామోధర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు డా. శ్రీహరి, మేఘా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీ కృష్ణ, పర్ణీక రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస రాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, %+ూణ% కార్యదర్శి రఘునందన్, ముషారఫ్ అలీ ఫరూఖీ, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమాన అభివృద్ధిని సాధించుకుందాం

### - భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి

### - 75వ దినోత్సవ రాజ్యాంగ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్




**కొత్తకోట మేజర్ న్యూస్ :** దేశంలో ఎలాంటి వివక్షతకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో వివిధ నాయకులు పార్టీల కతీతంగా విగ్రహానికి పూలమాలాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్, మార్కెట్ చైర్మన్ పి. ప్రశాంత్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నాయకులు వామన్ గౌడు, గాడిల ప్రశాంత్, రవి, కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్, శ్రీను, నవీన్, బాలస్వామి, ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదర లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో మంగళవారం నాడు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలు రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు, పదర మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, మాల మహానాడు జిల్లా కార్యదర్శి ఆనంద్, నాయకులు వెంకటేష్ సత్యనారాయణ, రవి, శేఖర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య



**లింగాల, మేజర్ న్యూస్:** పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని జిలుగుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జిలుగుపల్లి గ్రామానికి చెందిన పుల్జాల బాల ఎల్లయ్య కుమారుడైన దుర్గాప్రసాద్ (22) ఆదివారం సాయంత్రం కల్లులో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న దుర్గా ప్రసాద్ ను కుటుంబ సభ్యులు వైద్య సేవల నిమిత్తం నాగర్ కర్నూల్ ఏరియల్ ఆసుపత్రికి తరలించారు.అతను ఏరియల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఈనెల 18న హైదరాబాద్ కి వెళ్ళిన దుర్గాప్రసాద్ 22 న స్వగ్రామము జినుగుపల్లి కు వచ్చి విలాసవంతంగా తిరుగుతుండడంతో తల్లిదండ్రులు అతన్ని మందలించడంతో క్షణికమైన ఆవేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుని తండ్రి బాల ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మంగళవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## విద్యార్థులు హక్కులతో పాటు బాధ్యతగా మెలగాలి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎం.వి.ఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవం ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ మరియు సోషల్ సైన్సెస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కృష్ణమూర్తి , డాక్టర్ రవీందర్ పాల్గొని మన రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. హక్కులతో పాటు బాధ్యతల గురించి కూడా విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ రాఘవేందర్ రావు, డాక్టర్ సుభాషిణి, డాక్టర్ ఖుద్దుస్, డాక్టర్ స్వప్నలతో పాటు జాతీయ సేవా పథకం కళాశాల కో ఆర్డినేటర్ లు శ్రీమతి సుభాషిణి, డాక్టర్ స్వరూప, డాక్టర్ నరసింహులు డాక్టర్ నాగరాజు చారి పాల్గొన్నారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### డిఏపి ఎరువులకు ప్రత్యామ్నాయ సూటి ఎరువులను వాడాలి
### మండల వ్యవసాయ అధికారి అనిల్



**లింగాల, మేజర్ న్యూస్:** డీఏపీ ఎరువులకు ప్రత్యామ్నాయంగా సూటి మరియు కాంప్లెక్స్ చెరువులను రైతులు వాడి అధిక దిగుబడులను సాధించాలని మండల వ్యవసాయ అధికారి అనిల్ రైతులకు సూచించారు. మంగళవారం లింగాలలో విత్తన, ఎరువులు, పురుగుల మందుల దుకాణాల యజమానులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే వ్యవసాయ శాఖ మార్గదర్శకాలను అమలు చేస్తూ నిబంధనల మేర కానాలను నిర్వహించాలని సూచించారు. డీలర్లు తప్పనిసరిగా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే అమ్మకాలు సాగించాలని అన్నారు కొనుగోలు చేసిన వారికి తప్పనిసరిగా రషీదులు ఇవ్వాలన్నారు. దుకాణాలలో రైతులకు అర్థమయ్యే విధంగా సూచిక బోర్డులను ధరల పట్టికను అందరికీ కనిపించే విధంగా పెట్టాలని ఆదేశించారు. ఎరువుల నిల్వ అమ్మకాల గురించి అడిగి తెలుసుకుని తగిన జాగ్రత్తలను సూచించారు.

## రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు విద్యార్థి ఎంపిక...

**కోస్గి మేజర్ న్యూస్:** దివ్యాంగ క్రీడా పోటీలలో కోస్గి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి జోసెఫ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ రాధిక లు మంగళవారం తెలిపారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 23న నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మినిస్టేడియంలో నిర్వహించిన దివ్యాంగ క్రీడా పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి శారీరక విభాగం రన్నింగ్ , షాట్ పుట్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించినట్లు వారు తెలిపారు. ఈనెల27,28నహైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో పాల్గొంటారని అన్నారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థి రాములు అనే విద్యార్థి సైతం శారీరక దివ్యాంగ విభాగం లో క్యారం బోర్డులో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి గెలుపొందరని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకి తమ విద్యార్థి జోసెఫ్ ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ..



**కోస్గి మేజర్ న్యూస్:** నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్ నిర్వహించారు. మంగళవారం గుండుమాల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని చెప్పట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజిఎస్ నుండి 20 లక్షలు నిధులతో ఈభావనాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గన్నీ అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చెప్పట్టారని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మధుకర్ రావు, ఎంపీడీవో శ్రీధర్, ఏఈ అంజిరెడ్డి, ఈసి జయప్రకాష్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు అన్న కిష్టప్ప, లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ రుక్కమ్మ, నాయకులు ఏకే అంజి, రామచందర్, లక్ష్మణ్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శులు మురళి, అరుణ తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



గోపాలపేట మేజర్ న్యూస్ : గోపాలపేట మండల కేంద్రంలో బండారి సాయమ్మ(70) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయల పంపించగా ఆ కుటుంబానికి నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉప అధ్యక్షుడు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ నాయకులు చంద్రశేఖర్ కేతపల్లి వెంకటయ్య కృష్ణయ్య శ్రీశైలం పుల్లయ్య యాదవ్ సోషల్ మీడియాకు ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల నిధులతో నూతన గ్రామ సచివాలయ నిర్మాణ శంకుస్థాపన



**ధన్వాడ మేజర్ న్యూస్ :** శాసనసభ్యురాలు డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ప్రతి గ్రామములో గ్రామ పరిపాలన సౌలభ్యం కొరకు , ప్రజావసరాల దృష్ట్యా ప్రస్తుత గ్రామ సచివాలయం శిధిలావస్థలో ఉన్నదని గ్రహించి అధునాతన హంగులతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపించి 20 లక్షల నిధులతో కిష్టాపూరు గ్రామములో గల ప్రభుత్వ స్థలం సర్వే.నంబర్ 142 లో నూతన గ్రామ సచివాలయ నిర్మాణమునకు శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో శాసనసభ్యురాలు మాట్లాడుతూ నూతన సచివాలయ నిర్మాణము నాణ్యత తో నిర్మించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ, గ్రామ ప్రజలందరు అభివృద్ధి విషయంలో ఏకతాటి పై ఉంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలని, కిష్టాపూర్ గ్రామము పై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలియచేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాభివృద్ధి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలియచేశారు. ప్రజానేత చిట్టెం.పర్నిక రెడ్డి కిష్టాపూర్ గ్రామములో పాత సచివాలయం ఉన్న విషయం తెలుసుకొని నూతన గ్రామ సచివాలయము మంజూరి చేసి భూమిపూజ చేయడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఏమ్మెల్యే తో పాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి , చిట్టెం మాధవరెడ్డి, సింగిల్విండో అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.నరహరి ముదిరాజ్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జి.రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టెం.దామోదర్ రెడ్డి , గోపాల్ రెడ్డి , జగన్నాథ్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సభ్యులు ఆంజనేయులు,డీలర్ వెంకట్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్,రాజన్న,రాఘవేందర్ రెడ్డి,కేశవ రెడ్డి,గంగాధర్ రెడ్డి,వెంకట్రాములు,రహీమ్,దైవం,ప్రభుత్వ అధికారులు డిఆర్డిఏ అధికారి మొగిలయ్య , పంచాయత్ రాజ్ శాఖ అధికారులు ఏ ఇ ప్రవీణ్ కుమార్ , డిఇ , గ్రామ సచివాలయ కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.

## కుల. మత .జాతి వర్ణ వివక్షత లేకుండా ప్రతి పౌరునికి
## సామాజిక. రాజకీయ సామాన్యాయం కల్పిద్దాం...
## కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ భాను ప్రకాష్..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమని కలెక్టరేట్ ఏఓ భాను ప్రకాష్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అధికారులు, సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగానికి నవంబర్ 26, 1949న చట్ట సభల్లో ఆమోదం లభించిన నేపథ్యంలో ఏఓ భాను ప్రకాష్ రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంకు తాళం

### 3 ఏండ్ల బకాయి చెల్లించాలని ఆఫీసు ముందు యజమాని పెట్రోల్ తో నిరసన
### ఇంటి అద్దె చెల్లిస్తనే ఆఫీసు తాళం తీస్తాను.





**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయము యొక్క అద్దె చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం నకు ఇంటి యజమాని తాళం వేసి పెట్రోల్ తో నిరసన తెలిపిన సంఘటన మంగళవారం అమరచింతలో జరిగింది. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి 11:30 దాకా ఇంటి యజమాని ఆఫీసుకు తాళం వేసి పెట్రోల్ బాటిల్తో కూర్చొని తనకు మూడు సంవత్సరాల ఇంటి అద్దె అధికారులు చెల్లించ కుండ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆందోళన చెందుతూ బైఠాయింపు చేశారు. అద్దె చెల్లించేదాకా ఆఫీసుకు వేసిన తాళమును తీయనని మొండిగా కూర్చున్నాడు. మూడు నెలల క్రిందట 11 నెలల అద్దెకు సంబంధించిన చెక్కు ను అధికారులు ఇచ్చారని ఆందోళనకారుడు తెలిపారు. ఆత్మకూరులోని ఎస్ టి ఓ ఆఫీసులో ఆ చెక్కును వేశానని ఇప్పటివరకు డబ్బులు తన ఖాతాలో జమ కాలేదని తెలిపారు. ఇంటి అద్దెను మొత్తం చెల్లించకుంటే పెట్రోల్ తో మా కుటుంబం మొత్తం సుసైడ్ చేసుకుంటామని హెచ్చరించారు. ఆఫీసుకు వచ్చిన అధికారులు బయటనే దాదాపు గంటన్నర దాకా రోడ్డుపై నిల్చుని ఉన్నారు. ఎంపీడీవో శ్రీనివాసులు ఉదయం పదకొండున్నర గంటలకు వచ్చి ఇంటి యజమాని అయిన సురేందర్ కు నచ్చజెప్పి ఒక 20 రోజుల్లో ఇంటి అద్దెను చెల్లిస్తానని హామీ ఇవ్వడంతో ఆ యజమాని నిరసనను ఆపివేశారు.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ వేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ వేడుకలు జరుపుకున్నారు. అందుకు డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ సభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని, అందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని అంగీకరించిన రోజుగా జరుపుకుంటామని 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారంకంగా ఆమోదించినందున ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది అప్పటినుంచి మనం గణతంత్ర దేశంగా మారం అని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా పిలుస్తామని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని ఇది ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాత్రత్వం, వంటి హక్కులను అందిస్తుంది అని తెలిపారు. ఈరోజు మన హక్కులు బాధ్యతలు గుర్తు చేసుకోవాలని భారత రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుకోవాలని డిఎస్పీ తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, భారత రాజ్యాంగ పీఠిక ను పోలీస్ అధికారులు సిబ్బంది అందరు చదవడం జరిగింది. . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, ఎస్ బి సిఐ రామ్ లాల్, ఎస్ఐ లు శివశంకర్, నరేష్, వసంత, సునిత, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారానే ప్రాథమిక హక్కులు - జడ్జి ఉమర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు కల్పించిందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ అన్నారు. మంగళవారం నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశా లలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవం సందర్భం గా సంవిధాన్ దివస్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్స రం నవంబర్ 26న జాతీయ రాజ్యాంగ దినోత్సవం జరుపు కుంటామని తెలిపారు. భారత రాజ్యాంగం న్యాయ వాదుల స్వర్గమని జీవితానికి వ్యక్తిగత స్వేచ్ఛకు అంతర్ లీనమైందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కులు కల్పించిందని తెలిపారు. భారత రాజ్యాంగంలో 1213 ఆర్టికల్స్ ఉన్నాయన్నారు. ఏపీపీ సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కులు కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం గురించి తెలుసు కోవాలని అన్నారు. చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీప తి గౌడ్ మాట్లాడుతూ నిర్దిష్ట నియమాల సముదాయమే భారత రాజ్యాంగం అని అన్నారు. అలాగే అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ హౌజి, సుదర్శన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన నాభిశిలా (బొడ్రాయి) ప్రతిష్ఠాపన మహోత్సవం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చాకల్ వాని పల్లి గ్రామంలో నూతన నాభిశిలా (బొడ్రాయి)మహోత్సవం మొదటి రోజు వైభవంగా ప్రారంభమయింది. ఈ యొక్క కార్యక్రమము మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది.గ్రామంలోని ఆడపడుచులందరు వచ్చి నూతన నాభిశిలా బొడ్రాయిని పవిత్ర జలంతో కడిగి పూజ లో పాల్గొంటారు.ఇట్టి కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మంగళ వారం ఉదయం మారుతి పూజ,అంకుర్పణ పుణ్యవచనము మరియు మధ్యాహ్నం జలది వాస పూజ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా రెండవరోజు బుధవారం ఉదయం హెూమము ,ధాన్యాదివాసము మరియు మధ్యాహ్నం సయ్యాది వాస పూజ కార్యక్రమం ఉంటుందని,అలాగే మూడవ రోజు ఉదయం 11:00 గంటలకు నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం ,తదుపరి తీర్థ ప్రసాద,అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని గ్రామ పెద్దలు,యువకులు పేర్కొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో నిన్న మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్క రించుకొని" భారతరాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ"చేశారు,ఈసందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాణం,రాజ్యాంగ ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు.ఈకార్యక్రమంలో నవాబుపేట్ మండల తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ బద్రు నాయక్,ఏపీఓ జ్యోతి,పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు రంగారావు దొర గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రాజోలి మండలం పచర్ల గ్రామం దగ్గర మాజీ శాసనసభ్యులు ఏఐసిపి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చర్ల కుమార్ ప్రారంభించారు .ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న రకాలకు బోనస్ 500 రూపాయలు తేమశాతం 17, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320, సాధారణ రకం వరి ధాన్యానికి 2300 రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. వారితోపాటు పచ్చర్ల గ్రామ నాయకులు జోగులాంబ ఆలయ ధర్మకర్త విశ్వనాథ రెడ్డి పెద్ద రెడ్డి, రజాక్ రంగస్వామి మౌలాలి ఆటో పాల్ రాజరత్నం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి. తహసీల్దార్ ఇబ్రహీం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ ఇబ్రహీం తెలిపారు. మంగళవారం పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం నాణ్యత, స్టోర్ రూం లోని వస్తువులు, మరుగు దొడ్లు, విద్యార్థినీలు పడుకొనే హాస్టల్ గదులు, వంట గది లోని పరిసరాలు, వంట తయారు చేసే విధానాన్ని పరిశీలించారు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు, విద్యార్థుల పట్ల నిర్లక్షం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, అయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎంపికి ఇచ్చే ప్రోటోకాల్ మర్యాద ఇదేనా...? సొమ్మొకరిది సోకు ఒకరిదా బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంపి లకు ప్రోటోకాల్ నియమాలు పాటించడం లేదని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడా కుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలమూరు పార్లమెంట్ పరిధిలో కేంద్ర నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ల చేత రాష్ట్ర ప్రభుత్వం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిందని అన్నారు.అయితే కనీస ప్రోటో కాల్ నిబంధనలు పాటించకుండా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని సోమవారం రాత్రి సమాచారం ఇవ్వడంతో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఈ ఆహ్వానం మిము పిలిచాము..మీరు రావొద్దు అన్న రీతిలో ఉందని మండిపడ్డారు.గత కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ ప్రభుత్వం సొమ్మొకడిది సోకొకడిదిగా వ్యవహరిస్తున్నదని అన్నారు.ఇక నైనా ప్రోటో కాల్ నిబంధనలు పాటించాలని డిమాండ్ చేశారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు అవలంబించడం వలన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ , సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ , నరసింహ అన్నారు. మంగళవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ అంజయ్య గౌడ్ మాట్లాడుతు సర్వ సత్తాక సామ్యవాద, ప్రజాస్వామిక, గణతంత్ర, సార్వభౌమాధికారమను ప్రజల అంకితం చేస్తున్న భారత రాజ్యాంగమును మనువాద, తిరోగమనశక్తులు మార్చే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. మనువాదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కుట్ర జరుగుతుందని విమర్శించారు. మనవాద రాజకీయాలను ఓడించాలని, భారత రాజ్యాంగాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడి నూతన భవనాలకు శంకుస్థాపన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని చారకొండ, తుర్కలపల్లిలో అంగన్వాడి నూతన భవణ నిర్మాణాలకు మంగళవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యరంగానికి అధిక నిధులు కేటాయిస్తూ అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేస్తుందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అనేక పథకాలు పెట్టి వారికి పౌష్టికాహారం అందజేస్తుందని అన్నారు. చారకొండ, తుర్కలపల్లి అంగన్వాడి నూతన భవణ నిర్మాణాలకు రూ. 24 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. త్వరతగతిన అంగన్వాడి భవణ నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. నాగర్కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి. కల్వకుర్తి ఎమ్మెల్యే కశరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి గోకారం రిజర్వాయర్ను సీఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పనులు త్వరగా పూర్తి అయ్యోవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటామని ఈ ప్రాంతంలో ప్రతి ఒకరాకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. అనంతరం తుర్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి వారికి కావాల్సిన వతుల గురించి అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యాగౌడ్, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఎంపీవో వెంకటేష్ పీఆర్ డీఈఈ చంద్రకళ, పీఆర్ ఏఈఈ దివ్యరాణి, పంచాయతీ కార్యదర్శులు గణేష్, శ్రీలత, అంగాన్వాడి టీచర్లు, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యకుడు గుండె వెంకట్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, శంకర్ గౌడ్, జేసీబీ వెంకటయ్యాగౌడ్, గుండె శివగౌడ్, జైపాల్, కందికంటి శ్రీనయ్యాగౌడ్, కుకుడాల శ్రీనివాస్, ప్రశాంత్ నాయక్, కొండల్ గౌడ్, సురేందర్రెడ్డి, వెంకటయ్య, వెంకటరెడ్డి, సహదేవ్, దశరథం, గుండె శివ గౌడ్, గణేష్ ,నజీర్, రవిగౌడ్, నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారానే హక్కులు...



**కోస్గి మేజర్ న్యూస్:** స్వాతంత్ర్యం అనంతరం దేశంలో అమలవుతున్న రాజ్యాంగం ద్వారానే దేశ పౌరులందరికి ప్రాథమిక హక్కులు లభించాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధి రాములు అన్నారు. మంగళవారం 75 వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కోస్గిమండలంలోని మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగం – దేశ సమగ్రత.. అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల' మత' ప్రాంత' పేద' ధనిక' లింగ భేదాలు లేకుండా ప్రజలందరికి రాజ్యాంగం ద్వారానే హక్కులు లభిస్తున్నాయని గుర్తు చేశారు. రాజ్యాంగం కేవలం రాత ప్రతి మాత్రమే కాదని దేశానికి చైతన్య స్ఫూర్తిగా భావించాలని అన్నారు. పరిపాలన నియమాలు మాత్రమే కాకుండా స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం వంటి అంశాలు రాజ్యాంగం లో మూల స్తంభాలుగా ఉన్నాయని అన్నారు. దేశ ప్రజలందరి సర్వతోముఖాభివృద్ధి కోసం సమున్నత ఆశయంతో కూడిన రాజ్యాంగాన్ని అందరం గౌరవించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అంతకుముందు రాజ్యాంగం పట్ల గౌరవ భావంతో కొనసాగుతామని,రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగ రచనలో పాల్గొన్న ప్రముఖుల కృషి కి సంభందించిన వీడియో చిత్ర ప్రదర్శన తిలకించారు. రాజ్యాంగం అంశాలపై జరిగిన క్విజ్ పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగ పీఠిక,హక్కులు అంశాలపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు త్రిగుణ,మల్లేశం,సంతోష్, భీమయ్య,అహమద్ పాషా, మల్లయ్య,రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## పేట ఆర్టిసి డిపోలో ఘనంగా జరిగిన వనభోజనాల కార్యక్రమం...



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కార్తీక మాసం పురస్కరించుకొని వనభోజనాల కార్యక్రమం నారాయణపేట ఆర్టిసి బస్ డిపోలో మంగళవారం రోజు ఘనంగా జరుపుకున్నారు. డిపో అన్ని సెక్షన్ల ఉద్యోగులు మరియు వారి జీవిత భాగస్వామిలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది ఉద్యోగస్తులు తమ తమ నైపుణ్యాన్ని చాటారు, మహిళలకు అలాగే పురుషులకు వేరువేరుగా క్రీడా పోటీలు జడపపడ్డాయి, క్రీడల తర్వాత మధ్యాహ్నము అందరికీ వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం అక్టోబర్ నెలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవరు, కండక్టర్లకు ప్రగతి చక్రం అవార్డులు ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వి లావణ్య సూపర్వైజర్స్ డిపో వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ డిపో సిబ్బంది తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

### - జిపి భవన నిర్మాణానికి భూమి పూజ



**తెలకపల్లి మేజ న్యూస్ :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గట్టురాయిపాకుల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేరుస్తామని ప్రజా సంక్షేమలను ప్రజలకు చేరువ చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యమే దేశ సౌభాగ్యం అన్నట్టు గ్రామాల స్వచ్ఛత అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల గౌడ్, రాముడు డి ఈ గోవింద్ ఏ ఈ మల్లేష్ మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్ఎంపిటిసిలు మాజీ సర్పంచులు, ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ ఎండి జాకీర్ ఎంపీ ఓ వెంకట్ గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు, మాజీ వార్డు సభ్యులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ మాట్లాడుతూ ప్రజలకు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, హక్కులు , నేడు చదువుతున్న పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశం అన్నారు. అనంతరం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ను స్మరించుకుంటూ వారి సేవలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని పీఠికను విద్యార్థుల చేత చదివించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, చైర్మన్ వసంతమ్మ, ఉపాధ్యాయులు పద్మాలత, అనిత, అశోక్, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూల మాలలు భారత రత్న, రాజ్యాంగ పితామహుడు 1949సం నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి దాదాపు 75 సంవత్సరాలు అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 అమలు అయింది అయితే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగాను జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నాము డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యేక్క ఆశాలను సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లౌకిక రాజ్యం రాజ్యానికి మతం కులం జాతి లేదు అందుకే భారత దేశపౌరులమైన మనం, మన పాలకులు రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి రాజ్యాంగ విలువులను ప్రచారం చేసినపుడే సమాజంలో హింసాత్మాక దాడులు, మత విద్వేషాలు తొలగిపొవాలని మన పిల్లలు విజ్ఞానవంతులుగా ప్రతి రంగంలోనూ పొటి పడి మరి మన హక్కులను సొంతం చేసుకున్నప్పుడే నిజమైన రాజ్యాంగం అమలులోకి వస్తుంది ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఈ రాములు సార్ మాజీ యంపిపి శాంతిరంగ్య ఆర్యా వైశ్య జిల్లా అధ్యక్షుడు అనంతయ్య సార్, బీసీ విద్యార్థి సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ మాజీ కో ఆప్షన్ రహీం మాజీ సర్పంచ్ ఫాల్గుణ,డి. గోపాల్ కారోబార్ గోపాల్ మండల అధ్యక్షుడు అంబేద్కర్ నాగన్న రవి నాయక్ రిటైర్ ముంతాజ్ సార్ ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మూసా నీరటి యాదయ్య అశోక్ రేడ్డి, ఆలి బాయి,లాలైయ్య ఫసి, కేశవులు గ్రామ యువకులు సైతం పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ సాఫ్ట్ బాల్ అంటే 17 జిల్లా జట్టుకు ఎంపిక...



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్:** డిసెంబర్ 6 నుండి 9వ తేదీ వరకు నిజాంబాద్ జిల్లాలో జరిగే 68వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17, సాఫ్ట్ బాల్ బాల బాలికల ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనటకు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్లకు ఎంపికలు నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి పిడి. డాక్టర్ శారదాబాయి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చదువుతోపాటు క్రీడలలో రాణించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వి. వేణుగోపాల్, నిరంజన్ రావ్, నాగరాజు, రాజ సుగుణ, నాగమణి, జిల్లా సాఫ్ట్ బాల్ శిక్షకుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**గండీడ్ మేజర్ న్యూస్:** 75 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి గండీడ్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,ఓఎస్డ సూర్యచంద్రరావు,బ్యాంకు మేనేజర్ వెంకటయ్య, సూపర్వైజర్ శ్రీహరి,అక్షిత్, సీఈవో ఆశన్న,సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**గండీడ్ మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,మాజీ సర్పంచులు గోపాల్,లక్ష్మారెడ్డి, రాజు నాయక్,పులిందర్ రెడ్డి, మల్కయ్య,వెంకటయ్య, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## కేవీపీఎస్ ఆధ్వర్యంలో...



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహం దగ్గర కెవిపిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, మల్లెల మాణిక్యం రాజు, ఎం కురుమయ్య మాట్లాడారు. రాజ్యాంగం వచ్చిన తర్వాతనే ప్రజలందరికీ హక్కులు కల్పించబడ్డాయని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం అందరికీ కల్పించబడ్డాయని, రాజ్యాంగం వల్లే మనకు చదువుకునే హక్కు రిజర్వేషన్లువచ్చాయన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు వేణు, క్రాంతి, రవి కురుమూర్తి పాల్గొన్నారు.

## సప్లమెంటరీ ఓటర్ లిస్ట్ పై రాజకీయ నాయకులతో సమావేశం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న వార్డులపై సప్లమెంటరీ ఓటర్ లిస్టు పై ఆయా రాజకీయ పార్టీ నాయకుల సమావేశమును మంగళవారం రోజు ఆలంపూర్ ఎంపీడీవో పద్మావతి ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసి ఆయా రాజకీయ నాయకుల అభిప్రాయాలను సూచనలను తెలుసుకోవడం జరిగిందని ఇన్చార్జ్ ఎంపీడీవో పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావున అధ్యక్షులు ముజీబ్, సిపిఐ తాలూకా ఇన్చార్జి పెద్దబాబు ,కాంగ్రెస్ టౌన్ యూత్ అధ్యక్షుడు నరసింహ, ఎల్లన్న, తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిల పంపిణీ

- శభాష్ రిటైర్డ్ ఏఎస్ఐ చిన్నయ్య సార్
- మానవ దృక్పథంతో విద్యార్థులకు సైకిల అందజేత



**అలంపూర్ మేజర్ న్యూస్ :** వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో లోహితి ట్రస్ట్ ద్వారా అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల పాఠశాలల్లో చదువుతున్న వివిధ గ్రామాల నుండి వచ్చే పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత సైకిల్లు 20 ఇవ్వడం జరిగింది. వివిధ గ్రామాల నుండి అలంపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న కళాశాలకు చదువుకోవడానికి విద్యార్థులు రావాలంటే నానా ఇబ్బందులు పడేవారని ఆర్టీసీ బస్సులు కూడా లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాల నుండి కాలినడకని చదువుకోవడానికి కళాశాలకు విద్యార్థులు వస్తుండేవారని విద్యార్థుల తల్లిదండ్రులు అనేకసార్లు గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించిన అధికారులు పట్టించుకోకపోవడంతో స్పందించిన వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు పోలి చిన్నయ్య మానవత దృక్పథంతో విద్యార్థుల పరిస్థితిని గమనించి లాహెూటి ట్రస్టు ద్వారా విద్యార్థులకు సైకిలను ఉచితంగా అందజేయాలని ఆలోచనతో విద్యార్థులకు 20 సైకిలను ఉచితంగా అందజేయడం చాలా అభినందనీయమని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్యను అభినందించారు . ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ గద్వాల జిల్లా అధ్యక్షుడు పోలీస్ చిన్నయ్య, ఆశన్న, వివేకనంద యూత్ సొసైటీ అధ్యక్షుడు రజిని, ఎంఈఓ అశోక్ కుమార్ కళాశాల ప్రిన్సిపల్, నోడల్ అధికారి హృదయ రాజ్, లెక్చరర్స్ రాజు, రాముడు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వము ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. మంగళవారం ఉండవెల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో భాగంగా ప్రభుత్వము ఐదు నెలల యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తుందన్నారు .అందులో భాగంగా పశువుల షెడ్లు, కోళ్ల ఫారం షెడ్లు, నీటి తొట్లు (అజోల్ల), వర్మి కంపోస్టు, నాడెప్ కంపోస్ట్, ఇంకుడు గుంతల నిర్మాణం, అంగన్వాడి భవన నిర్మాణము, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, చెక్ డ్యాముల నిర్మాణం, మెటల్ రోడ్డు నిర్మాణము, ఫారం ఫండ్స్, వర్షపు నిల్వ నీటి తొట్లు, వంటి పనులు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. కావున అర్హులైన రైతులు మరియు ప్రజలు ఉపాధి పనులను సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజయుడు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు ఉండవెల్లి గ్రామానికి చెందిన పుష్పలత కు మంజూరైన పశు వుల షెడ్డు నిర్మాణం, అజోల్లా పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ ప్రతి వ్యక్తి జీవితంలో ముఖ్యమైనది

- జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ



**అలంపూర్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ 75 వ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహనా సదస్సు అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి మరియు అలంపూర్ తాలూకా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మిథున్ తేజ ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం భారత రాజ్యాంగం 75వ దినోత్సవము సందర్భంగా ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ ప్రతి వ్యక్తి జీవితంలో చాల ముఖ్యమైన దశ అందులో ఇంటర్మీడియేట్ విద్య చక్కటి భవిషత్ కు పునాది అన్నారు. రాజ్యాంగంలో ప్రతి వ్యక్తి సమాజంలో ఎలా బతకాలో, ప్రతి వ్యక్తికీ స్వేచ్ఛ సమానత్వం , సౌభ్రాత్రుత్వం కల్పించిందని అన్నారు. విద్యార్థి దశ నుండి రాజ్యాంగం కలిపించిన మౌలిక సుత్రాల పట్ల అవగాహన ఉండాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ న్యాయవాదులు యూదుర్ బాషా తిమ్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి శ్రీమతి రాజేశ్వరి, కిషన్ రావు, కరుణాకర్ రావ్, వెంకటేష్, మధు, ఉమాపతి , కళాశాల ప్రధానాచార్యులు శ్రీమతి పద్మావతి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు, కళాశాల సిబ్బంది జడ్జి గారిని శాలువాతో సత్కరించి రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని తమ కళాశాలో నిర్వయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## ఉద్యోగులకు అండగా నిలబడడం అభినందనీయం

- కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రసన్నకుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు అండగా నిలుస్తూ ఎప్పటికప్పుడు వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళుతున్న తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులను అభినందించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రసన్నకుమార్ అన్నారు. మంగళవారం రోజు హైదరాబాదులోని డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని రెవెన్యూ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తూ, సచివాలయ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న డా. జి. సురేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.ఆర్.ఎస్.ప్రసన్న కుమార్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అండగా నిలుస్తూ వారికి ఏ సమస్య వచ్చిన అప్పటికప్పుడు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, ఉద్యోగుల మన్ననలు పొందుతున్నారని అన్నారు, భవిష్యత్తులో ఇంకెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్,సతీష్,శంకర్,మధు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757